# మెల్కీసెదెకు యాజకత్వ క్రమము

## The Order of the Melchizedk Priesthood

### ఉపోద్ఘాతము

పాపియైన మానవునికి నిబంధనలనిచ్చుటకు, మెల్కీసెదెకు యాజకత్వము దేవుని ప్రణాళిక ఎలా అయినదో అర్థము చేసికొనుట ఈ పాఠముయొక్క గురి. దేవుని నిబంధనలు ఆయన విధులు, ఆజ్ఞలు, కట్టడలు మరియు నియమములు కలిగిఉంటాయి (ఆది. 26:5). అవి ఇంకా వాగ్దానములు, కృప కూడ కలిగిఉంటాయి. కేవలము కృపను కురిపించుటకు మాత్రమే దేవుడు మనలను సృష్టింపలేదు. 2 తిమోతి 1:9 చూడండి. ఆయనకు మరియు విశ్వాసులైన ప్రజలకు మధ్య సమాధానకరమైన స్థితి వికసించుటకు విశ్వాసము ద్వారా కృప దేవుని చేత జతచేయబడినది, అప్పుడు సృష్టిలో ఆయన ఉద్దేశము నెరవేర్చబడుతుంది (రోమా 5:1-3).

నాలుగవ పాఠములోవలె ఈ పాఠములో కూడా చారిత్రక సందర్భము ఒకే విధముగా ఉంటుంది. ఆదాము నుండి మోషే వరకు ఉన్న దేవుని కథే నిర్మాణము. ఈ వృత్తాంతములో సాతానుడు “చెడ్డ పిల్లవాడు.” జీవితములో మానవులు ఎదుర్కొను ప్రతి సందర్భములోను వారు మంచిని ఎన్నుకొనకపోవుట వలన ఇంకా మంచి చెడుల మధ్య వ్యత్యాసము కనుగొన ప్రయత్నిస్తూ ఉండుట వలన సాతాను ఆత్మీయ మరణముపై అధికారము కలిగి ఉన్నాడు. సాతానుడు నేడు కూడా “క్రీస్తునందు” లేని పరిపక్వత చెందిన ప్రజలపై అధికారము కలిగి ఉన్నాడు. సాతాను అధికారమునకు మరొక ఆధారము ఈ ప్రజలలో నుండే ఉత్పన్నమవుతుంది. భౌతిక మరణము పట్ల వారికున్న భయమును బట్టి అది సంభవిస్తుంది. దీనర్థము సాతానుడు ప్రజలను చంపుటకు అనుమతింపబడినాడని కాదు. ఈ అధికారము దేవుడు కలిగి ఉన్నాడు. అయితే భద్రత కొరకైన వారి సహజ అవసరతల తృప్తి కొరకు అధికారము కలిగిఉండకపోవుట వలన మానవులకున్న భయము, మనుష్యులు పిరికి జంతువులవలె ప్రవర్తించునట్లు చేయుటకు సాతానుకు శక్తివంతమైన సాధనమును ఇచ్చినది. వారి భద్రతకు ముప్పు కలిగినప్పుడు ఇది తరచుగా జరుగుతుంది. అభద్రత కలిగిన ప్రజలు భయము చేత కొట్టబడతారు మరియు వారు వారిని అణచువారి పట్ల కోపముతో రగిలిపోతారు.

“మంచి వాడొక్కడే” మత్తయి 19:17 అని యేసు చెప్పినట్లు కథానాయకుడు మరియు సర్వశక్తి మంతుడైన దేవుడు మంచివాడు. మంచి అనుమాట లేఖనములలో అగథోస్ అను గ్రీకు మాట నుండి తర్జుమా చేయబడినది. దాని అర్థము, మానవుల కొరకు దేవుడు తన ఉద్దేశమును నెరవేర్చుటకు ఏది ప్రయోజనకరమో దానిని దేవుడు చేయుట. ఆదాము నుండి మోషే వరకు ఉన్న ఈ కథలో ఇది ఒక భాగము. ఆయన సృష్టికర్త అయినందువలన, మానవులు ఆయన పిల్లలుగా అభివృద్ధి చెందుటకు ఏది మంచిదో ఎరిగియుండుటవలన, ఆదాము నుండి మోషే వరకు ఉన్న దృశ్యములో ఆయన ఒక్కడే మంచివాడుగా కనిపిస్తాడు.

### పాఠము

ఆదాము నుండి అబ్రాహాము వరకున్న ఆయన కథలో మనకిచ్చుటకు కొన్ని వివరణలను మాత్రమే దేవుడు ఎన్నుకొనినాడు. అయినప్పటకి, ఆయన ఇచ్చిన వాటిని కొత్త నిబంధన సమాచారముతో కలిపితే, అబ్రాహాము భూమిమీద జీవించినప్పుడు మెల్కీ సెదెకు యాజకత్వము పనిచేసినదని మనమర్థము చేసికొంటాము. హెబ్రీ గ్రంథకర్త వ్రాసిన దానికంటే ఎక్కువ, తక్కువ మనము చెప్పలేము.

> *రాజులను సంహారము చేసి, తిరిగి వచ్చుచున్న అబ్రాహామును ఎవడు కలిసికొని అతనిని ఆశీర్వదించెనో, యెవనికి అబ్రాహాము అన్నిటిలో పదియవవంతు ఇచ్చెనో, ఆ షాలేము రాజును మహోన్నతుడగు దేవుని యాజకుడునైన మెల్కీ సెదెకు నిరంతరము యాజకుడుగా ఉన్నాడు. అతని పేరుకు మొదట నీతికి రాజనియు, తరువాత సమాధా నపు రాజనియు అర్థమిచ్చునట్టి షాలేము రాజని అర్థము అతడు తండ్రి లేని వాడును తల్లిలేని వాడును వంశావళి లేనివాడును, జీవిత కాలమునకు ఆదియైనను జీవమునకు అంతమైనను లేనివాడునై యుండి దేవుని కుమారుని పోలియున్నాడు.* హెబ్రీ. 7:1-3

యాజకత్వపు వాస్తవ పనిని గూర్చి మనకు కొద్దిపాటి వివరణలే ఉన్నప్పటికి, ఈ “క్రమమును” మనము అర్థము చేసికొన వచ్చును. యేసుక్రీస్తు అదే యాజక క్రమము చొప్పున దేవునిచేత ప్రధానయాజకునిగా నియమింపబడుట వలన మెల్కీ సెదెకు యాజక ధర్మమును గూర్చి మనమెరుగుదుము. కొన్ని పోలికలు ఉన్నప్పటికి ఈ యాజకత్వముల యొక్క నాణ్యత ఒకే విధమైనది కాదు. మెల్కీసెదెకు యాజకత్వ కాలములో తన రాజ్యములోనికి పిల్లలను తీసికొనివచ్చు తీర్మానము దేవుడు చేయ లేదను ప్రధాన వ్యత్యాసమును మనమర్థము చేసికొనవచ్చును. ఇశ్రాయేలీయుల అవిశ్వాసమును బట్టి మరొక వర్గమునకు చెందిన చట్టముతో దేవుడు లేవీయ యాజ కత్వమును మార్చినాడు (నిర్గమ. 14:10-12; 15:22-26; 17:1, 2; 20:18-21; హెబ్రీ. 7:11, 12). దేవుని కథ యొక్క తీర్మానము, యేసుక్రీస్తు యొక్క యాజకత్వపు ముగింపు నందు జరుగుతుంది. ఇది మరొక అధ్యయనపు అంశము.

> *ఆకాశ మండలము గుండా వెళ్ళిన దేవుని కుమారుడైన యేసు అను గొప్ప ప్రధాన యాజకుడు మనకున్నాడు. గనుక మనము ఒప్పుకొనిన దానిని గట్టిగా చేపట్టుదము. మన ప్రధాన యాజకుడు మన బలహీనతల యందు మనతో సహానుభవము లేనివాడుకాడు గానీ, సమస్త విషయములలోను మనవలెనే శోధింపబడినను, ఆయన పాపము లేనివాడుగా ఉండెను.* హెబ్రీ. 4:14, 15

మెల్కీసెదెకు దేవుని ప్రధాన యాజకుడని మనకు చెప్పబడినప్పటికి; అతడు సర్వోన్నతునికి యాజకుడు మరియు దేవుని నుండి అబ్రాహామునకు దీవెనలను అందించినవాడు (ఆది. 14:18, 19). యేసు తన యాజకత్వము కొరకు పాప పరి హారార్థబలిగా తన శరీరమును అర్పించినట్లు మెల్కీసెదెకు తన శరీరమును అర్పింప లేదు గానీ అతడు మానవ శరీరములో జీవించినాడు. అతడు అబ్రాహాము నుండి దశమ భాగములను తీసికొనినాడు; అయితే అవి "తన జీవనము కొనసాగించుట కొరకని" మనమను కొనవచ్చును. యేసు ఇప్పుడు క్రైస్తవుల కొరకు చేస్తున్నట్లుగా "శోధింపబడిన వారికి సహాయము చేయుటకు" హెబ్రీ. 2:18, మెల్కీసెదెకు దేవుని సముఖములో కనిపించినట్లు మనకు చెప్పబడలేదు. "నాశనములేని జీవమునకున్న శక్తిని బట్టి" హెబ్రీ. 7:16 మెల్కీసెదెకు మరియు యేసు యాజకులైనట్లు హెబ్రీ గ్రంథకర్త నొక్కి చెప్పుచున్నాడు. "నాశనములేని" అను మాట "అకటలుటేస్" అను గ్రీకు మాటనుండి మరియు "క్రమము" అను మాట (మెల్కీసెదెకు క్రమము) "టాగ్జిస్" అను గ్రీకుమాట నుండి తర్జుమా చేయబడినవి. లేవీయ యాజకత్వముపై యేసు యాజకత్వము యొక్క శాశ్వతత్వమును గూర్చిన సందర్భములో ఈ మాటలు వాడ బడినవి. అది ఆదాము నుండి మోషే వరకు ఉన్న "క్రమము" అవ్వవచ్చును లేక ఒక వేళ జల ప్రళయము తరువాత నుండి మోషే వరకు ఉన్న సమయము కావచ్చును. భౌతిక మరణము వలన ప్రభావితము గాని యాజకత్వ క్రమము మరియు యాజక పదము సేవలో ఉండుట ప్రధాన విషయము.

యేసు మరియు మెల్కీసెదెకు ఇద్దరూ రాజు మరియు యాజక పదవులు చేపట్టినారు. (ఆది. 14:18; హెబ్రీ. 1:8) వారు యాజకులుగా దేవునికి మానవులకు ఎలా సేవచేసినారనునది ఈ పాఠములో మన ఆసక్తి. హెబ్రీ పత్రిక ధ్యానించుట ద్వారా, తన ప్రజలతో దేవునికి ఉన్న సంబంధములో, యాజకులు దేవుని సేవించినారని మనమర్థము చేసికొనినాము. యాజకులు, దేవుని సముఖములో ఆయన ప్రజలకు కూడా సేవ చేస్తారు. (హెబ్రీ. 2:16-18; 6:20; 8:6) రెండు యాజకత్వముల ద్వారా దేవుడు మానవులకు నిబంధనలు ఇచ్చినాడు. క్రీస్తు యాజకత్వము ద్వారా ఇవ్వబడిన నిబంధన మానవులను సృజించుట కొరకైన దేవుని ఉద్దేశము యొక్క ముగింపునకు వివరణగా ఉన్నది. దేవుని ప్రజల కొరకైన ప్రస్తుత నిబంధన యేసు సిలువపై కార్చిన రక్తము ద్వారా చేయబడినది (మత్తయి 26:28: హెబ్రీ. 8:10-12). ఇశ్రాయేలు జాతిని స్థాపించుట కొరకు, మెల్కీసెదెకు యాజకత్వ కాలములో కొద్దిమంది ప్రజలకు చాలా నిబంధనలు ఇవ్వబడినవి. ఆది. 12:1-3; 15:4-6, 18; 17:2-22; 22:15-18; 35:9-15; 46:3, 4 చూడుము. ఇశ్రాయేలు జాతి, అది భౌతికమైనదైనా లేక ఆత్మీయ ఇశ్రాయేలు అయినా పాత, కొత్త నిబంధనల బైబిలు అధ్యయనమునందు మనమొక గుర్తింపు కలిగిఉన్నాము (రోమా 11:26).

నిబంధన, దానిని అంగీకరించి, పాటించు ప్రజల మంచి కొరకు వాగ్దానములు, చట్టములు కలిగి ఉన్నది. రెండు యాజకత్వ ములలో నిబంధనను అనుసరించి ఉండు చట్టములు పాపముమోపని ధర్మశాస్త్ర వర్గమునకు చెందిఉన్నవి (ఆది. 26:5; రోమా 5:13; 8:1, 2; 1 కొరింథీ. 6:10; 10:23). ప్రజల పాపములు ఒప్పుకొనజేయని చట్టములు ప్రకృతి చట్టముల వర్గములకు చెందినవి. ఈ నియమములు జీవిత దృగ్విషయమును మరియు అభివృద్ధిని వివరిస్తాయి. ఉదాహరణకు, మనము చూపించుకొను వైద్యునకు మన శరీర ధర్మాలు అర్థమవుతాయి. మన "ఆత్మలు" అభివృద్ధిచెంది సంతోషముగా ఉండునట్లు ఎలా సృజించబడినవో జీవము, ఆత్మ నియమములు వివరిస్తాయి. అవి తండ్రియయైన దేవుని ద్వారా యేసుక్రీస్తు ద్వారా మరియు పరిశుద్ధాత్మ ద్వారా అర్థము చేసికొనబడతాయి (మత్తయి 5:3-10; యోహాను 1:3, 4 రోమా 8:1, 2).

ప్రకృతి చట్టము కాని, జీవనియమములు కానీ ప్రజలపై పాపమును మోపవు; అనగా గుర్తును తప్పిపోవుట - పాపము యొక్క ఒక నిర్వచనము. ప్రకృతి మరియు జీవనియమము నందలి మన విశ్వాస ప్రవర్తనను కొనసాగించుటలో తప్పిపోయినట్ల యితే, ఫలితము మరణమవుతుంది. రైతు కోరుకొనిన ధాన్యపు దిగుబడి తన పంట నుండి రాదు; అయితే అతడు ప్రకృతి చట్టము మీరినందుకు జైలులో పెట్టబడడు. ఆదాము నుండి మోషే వరకు లోకములో పాపమున్నది. అయితే మోషే ధర్మశాస్త్రము వంటి ధర్మశాస్త్రము లేదు. దేవునికి విధేయులై, ఆయన షరతులను, ఆజ్ఞలను, శాస నాలను మరియు చట్టాలను అనుసరించని ప్రజలపై ఆత్మీయమరణము ఇంకా ఏలు తుంది (ఆది. 26:5). ఆదాము నుండి మోషే వరకు ఇంకా ఎవరూ వారి పాపములను ఒప్పుకొనునట్లు చేయబడలేదు. జీవనియమము మెల్కీసెదెకు యాజకత్వ చట్టములో ఉన్నది. యేసుక్రీస్తు యాజకత్వము అదే క్రమములో ఉన్నది. కాబట్టి రెండు యాజకత్వ ములనందలి చట్టములు ఒకే చట్ట వర్గమునకు చెంది ఉన్నవి. అవి జీవమును వివరిస్తాయి. పాపమును మోపవు. యాజకత్వము మార్చబడిన యెడల అవశ్యముగా యాజక ధర్మము మార్చబడవలెను. లేవీయ యాజకత్వమునకు బదులు మెల్కీసెదెకు యాజకత్వమును దేవుడు మార్చినప్పుడు యాజకధర్మము మార్చబడినది (హెబ్రీ. 7:11, 12).

ఆదాము నుండి మోషే వరకు దేవుని ప్రజల జీవమును వివరించు చట్టముల యందు అనేక మంది నిలిచి యుండలేదు. వారు చట్టము మీరువారుగా తప్పు మోపబడనప్పటికి; వారి "జీవిత పెట్టె"లలో మరణము వారిని ఏలినది. దేవునితో జీవము నుండి వారు మినహాయింప బడినారు. పాపము ఏలు చోట ఇది మరణమని పిలువబడినది: లోకరాజ్యములో, జీవితము యొక్క "మరణస్థాయి" వైఖరులు పాలించు ప్రజలపై మరియు ఆత్మీయముగా మరణించినవారిపై పాపము ఏలుతుంది (రోమా 5:21). "ఆత్మలు" ఎలా రూపింపబడినవో వివరించు చట్టములను

అతి క్రమించు ప్రజలు; జీవనియమముల ద్వారా నేరము మోపబడరు లేక శిక్ష విధింప బడరు; అయినప్పటికి, వారి ఆత్మలు ఇంకా మరణము ద్వారా ఏలబడుతున్నవి. మరణమనగా దేవుని నుండి ఎడబాటు; తరువాత మరణము, దేవుడు లేకుండా ఉన్న ఉనికి యొక్క అధిక గుణము. ఆదాము నుండి మోషే వరకు ఉన్న పరిస్థితి ఇది. అనుదిన వార్తా మాధ్యమముల ప్రకారము; లోకరాజ్యమునందలి సాతాను రాజ్యములో నేటి పరిస్థితి ఇలాగే ఉండుట సుస్పష్టము (ఎఫెసీ. 2:1-3). కొత్త నిబంధన నందలి దేవుని కృపద్వారా క్రైస్తవులు "మరణములోనుండి జీవములోనికి దాటి యున్నారు" (యోహాను 5:24) యేసు జీవమని మనము నమ్మియున్నాము. కాబట్టి మన జీవితములకు ఆయన వెలుగైయున్నాడు. కొత్త నిబంధనలో ఆయనయందు, ఆయన బోధలయందు మనము జీవనియమములను కనుగొంటాము. యేసు జీవముపై మన విశ్వాసము నిలుప నిర్ణయించుకొంటే, మన నూతన జన్మద్వారా మనము దేవుని పిల్లలమవుతాము (యోహాను 1:12, 13).

లేవీయ యాజకత్వపు ధర్మశాస్త్రము ఇశ్రాయేలీయుల పాపములను వారిమీద మోపినది; కాబట్టి, వారు పాప పరిహారార్థబలులు యాజకుని యొద్దకు తేవలెనని ఆజ్ఞాపింపబడినారు (లేవీయ. 4:1-6:7). వాస్తవానికి ఇశ్రాయేలీయులపై వారి పాపము లను మోపుట, మోషే ధర్మశాస్త్రము యొక్క ప్రత్యేక ఉద్దేశమైయున్నది. ఈ విధమైన చట్టము, దేవుడు మరియు తలిదండ్రులు పిల్లలను పెంచు పద్ధతి కాదు (రోమా 7:4, 5). లేవీయ యాజకత్వము మోషే నుండి క్రీస్తువరకు ఉన్న దేవుని ప్రజలపై సంరక్షకుడు మరియు బాల గృహనిర్వాహకుడిగా పనిచేసినది (గలతీ. 4:1-7).

ప్రత్యేక అర్పణ అర్పించుట ద్వారా దేవుని ఎలా సమీపించవలెనో కయీను, హేబెలులకు చెప్పబడినది. వారి అర్పణ, అలాగే ఆదాము నుండి మోషే వరకు ఉన్న ఇతర ప్రజల అర్పణలు పాప పరిహారార్ధబలులుగా (అర్పణలుగా) సూచింపబడ లేదు. "హేబెలు గొఱ్ఱెల కాపరి; కయీను భూమిని సేద్యపరచువాడు" ఆది. 4:2. కయీను, హెబెలులు, ఆదాము వలె భౌతిక భద్రత కొరకైన వారి సహజ అవసరతల తృప్తిని పొందుటకు "చెమటోడ్చి కష్టపడినారు." దేవుడు ఎందుకు హేబెలు అర్పణను అంగీకరించి, కయీను అర్పణను తిరస్కరించినాడో తెలిసికొను అవకాశము మనకివ్వ బడలేదు. అయితే మనకు తెలిసిన దేమిటంటే, ఇది:

> *విశ్వాసమును బట్టి హేబెలు కయీను కంటే శ్రేష్ఠమైన బలి దేవునికి అర్పించెను. దేవుడతని అర్పణలను గూర్చి సాక్ష్యమిచ్చినప్పుడు అతడు ఆ విశ్వాసమును బట్టి నీతి మంతుడని సాక్ష్యము పొందెను. అతడు మృతి నొందియు అవిశ్వాసము ద్వారా మాటలాడుచున్నాడు.* హెబ్రీ. 11:4

హేబెలు నేడు మనకేమి చెప్పుచున్నాడు? దేవునితో సత్సంబంధము కలిగి ఉండునట్లు దేవుడు కయీను, హేబెలులకు నిబంధన నిచ్చియుంటాడని మనము తలంచవచ్చును. నిబంధనను పాటించుటకు దానిలో వాగ్దానాలు, షరతులు లేక చట్టములు చేర్చబడి ఉంటాయి. సహోదరులు నిబంధన యొక్క సారాంశమును అర్థముచేసికొని నమ్మవలసిఉంటుంది. ఒకసారి వారు నమ్మినప్పుడు, దేవుడు వారికి "ఎన్నుకొను హక్కు" ఇస్తాడు. హేబెలు నిబంధన సారాంశము నందు విశ్వాసముంచు టకు ఎన్నుకొన్నాడు. అతని ప్రవర్తనలో అతని విశ్వాసము బయలు పరచబడినది. ఈ విధముగానే దేవుని కథలో కృపను మనము చూడగలము.

దేవుడు, ఆదాము, హవ్వలను తన సముఖము నుండి తోలివేసిన తరువాత మానవులతో సహవసించుటకు వెంటనే మార్గమును కనుగొన్నాడు. అన్ని "జీవిత పెట్టె"లలో ఉన్న ప్రజలు విశ్వసించగలరని దేవునికి తెలుసు. విశ్వసించుటకు, సాంకేతిక, విద్య, ధనము లేక అధిక తెలివితేటలు అక్కరలేదు. హేబెలు ప్రవర్తన నాధారము చేసికొని, దేవుని నిబంధనయందలి అతని నమ్మిక ద్వారా కదలింపబడి, దేవుడు హేబెలును "నీతిమంతుడు"గా లెక్కించినాడు. దేవుడు పరిశుద్ధుడు; కాబట్టి ఆయన ప్రవర్తన న్యాయమైనది. "ఏదెనుతోట తరువాత మనిషి" అపరిశుద్ధుడు; కాబట్టి అతని ప్రవర్తన నీతియుక్తమైనది కాదు. తత్ఫలితముగా దేవునికి మానవులకు మధ్య సమాధానము లేదు. విశ్వాసము ద్వారా నీతిమంతులుగా తీర్చబడు బోధనందు దేవుడు మానవులకు కృపనిచ్చినాడు. (రోమా 4:1-8) విశ్వాసము ద్వారా నీతిమంతులుగా తీర్చబడుటపై ఆధారపడి, హెబ్రీ పదకొండవ అధ్యాయములో "విశ్వాస ప్రజల" యొక్క పాపములను దేవుడు పరిహరించినాడు. తరువాత ఎంతో కాలమునకు యేసుక్రీస్తు వారి పాపముల కొరకు సిలువపై బలియైనాడు. (రోమా 3:21-26; హెబ్రీ. 9:15; 11:39, 40).

"విశ్వాసము ద్వారా నీతిమంతులుగా తీర్చబడు" బోధనందు చెప్పబడిన విశ్వాస నాణ్యత, దేవుని వాక్యము వినుట ద్వారా వచ్చు సాధారణ విశ్వాసము కాదు. అది పరీక్షింపబడి, నాణ్యమైనదని నిరూపింపబడిన తరువాత కలిగిన విశ్వాసము (యాకోబు 1:2-4; 2:22, 23; 1 పేతురు 1:6, 7). దేవుని వాక్యము వినుట ద్వారా విశ్వాసము కలుగవలెను (రోమా 10:17). అయినప్పటికి, యేసు నీతిమంతుడైయున్నట్లు విశ్వాసు లైన క్రైస్తవులు నీతిమంతులుగా లెక్కింపబడుటకు, దేవుని ప్రణాళికలో పరీక్షింపబడిన విశ్వాసమే ప్రయోజనకరము (1 యోహాను 3:5-7). హేబెలు, నోవహు మరియు అబ్రాహాము అందరూ దేవుడు కోరిన క్రియలకు వారి ప్రవర్తనను అప్పగించుకొనుట ద్వారా దేవుని నిబంధనలకు స్పందించినారు. హేబెలు "క్రొవ్వినవాటిలో కొన్ని తెచ్చెను" ఆది. 4:4. నోవహు ఓడను నిర్మించి "దేవుడు అతని కాజ్ఞాపించిన ప్రకారము యావత్తు చేసెను" ఆది. 6:14-22. అబ్రాహాము "తన కుమారుని వధించుటకు తన చెయ్యిచాపి కత్తిపట్టుకొనెను" ఆది. 22:10. యాకోబు 2:20-26లో, యాకోబు మనకొరకు దీనిని స్పష్టముగా వివరించినాడు. తరువాతి పాఠములో మనము, విశ్వాసము ద్వారా నీతి మంతులుగా తీర్చబడు బోధను గూర్చి వివరముగా

అధ్యయనము చేయుదము. ఈ పాఠములో, ఆదాము నుండి మోషే వరకు దేవుడు, మానవుల మధ్య సహవాసము కొనసాగుటకు ఈ బోధ పనిచేస్తుందని మనమర్థము చేసికొనవలసియున్నది. ఇది ప్రణాళిక కాదు. సృష్టికి ముందు దేవుని ప్రణాళిక తన "వాగ్దాన పిల్లల" కొరకు ముందుకు కొనసాగుటకు అది మానవులకు ఇవ్వబడినది.

దేవుని మంచి నిర్ణయములు దీర్ఘకాలిక ప్రయోజన ఫలితములు గలిగినవి. నోవహు అతని కుటుంబమును తప్ప ప్రతి వారిని ముంచివేయుట ద్వారా నేడు క్రైస్తవులను తన పిల్లలుగా కలిగియుండు ఉద్దేశము కొరకు దేవుడు మేలైనదానిని చేసియున్నాడు (ఆది. 6:1-8; 1 పేతురు 3:18-22). దేవుడు గొప్పదృశ్యమును చూస్తాడు.

> *తాను భూమిమీద నరులను చేసినందుకు యెహోవా సంతాపము నొంది తన హృదయ ములో నొచ్చుకొనెను. అప్పుడు యెహోవా -నేను సృజించిన నరులును నరులతో కూడ జంతువులును పురుగులును ఆకాశ పక్ష్యదులును భూమిమీద నుండకుండ తుడిచివేయుదును; ఏలయనగా నేను వారిని సృష్టించినందుకు సంతాపము నొంది యున్నాననెను.* ఆది. 6:6,7

"మంచి దేవుడు అమాయకులైన పిల్లలను ముంచివేస్తాడా?" అని అవిశ్వాసులు అడుగ వచ్చును. విస్తృతమైన దృశ్యమేమిటంటె ముంచివేయబడిన పిల్లలందరు దేవుని రాజ్యమునకు సంబంధించినవారు; కాబట్టి, భూమిమీద జీవిస్తున్న వారి "జీవిత పెట్టె"లో వారి భవిష్యత్తు నిరీక్షణ లేనిదిగా ఉండుటవలన; వారు దేవునితో ఉండునట్లు పరలోకమునకు వెళ్ళుటకు విడిపింపబడినారు (మత్తయి 18:3,4). మరణించిన వారి తలిదండ్రులకు సంబంధించి, వారు తప్పించుకొనే నిరీక్షణ లేక సాతాను"దుష్ట పెట్టె"లో బంధింపబడిఉన్నారని దేవునికి తెలియును (ద్వితి. 29:29).

ఈ కథలో ప్రధాన ఇతివృత్తము, దేవుడు ప్రజలను సాతాను నియంత్రణ నుండి ఎలా పునరుద్ధరించినాడనుటను గూర్చినది. నేడు కూడ ఆదామునందు"న్నటువంటి ప్రజలందరూ, మనస్సు, హృదయము మరియు మనసాక్షులలో పరిపక్వత చెందిన వారందరు పాపులయినారు. నోవహు దినములలోవలె, వారు కేవలము దేవుని నుండి వేరుచేయబడినారు; తత్ఫలితముగా ఆ సమయములో దేవుని కథనందలి ఇతివృత్తము, పాపులను తిరిగి ఆయన సహవాసములోనికి రప్పించుటయైయున్నది. దేవుని కుమా రుడు-అను వారి వ్యక్తిగత శక్తిని పొందు అవకాశమును వారికిచ్చుట ఆయన గురియై యున్నది.

ఆరోగ్యకరమైన, సంతోషకరమైన కుటుంబమునకు దేవుని వివాహ నిబంధన ముఖ్యమైనది (మలాకీ 2:15). నోవహుకు ఓడ కట్టమని చెప్పకముందు ఈ నిబంధన అతిక్రమించబడినది. నోవహు కాలములో దేవుడు సరిచేయవలెనని చూచిన ఉపద్రవము ప్రజలు దేవుని వివాహ నిబంధనను మీరుట వలన వర్ధిల్లియుండవచ్చును. "నరులు భూమిమీద విస్తరింప నారంభించిన తరువాత కుమార్తెలు వారికి పుట్టినప్పుడు దేవుని కుమారులు నరుల కుమార్తెలు చక్కనివారని చూచి వారందరిలో తమకు మనస్సు వచ్చిన స్త్రీలను వివాహము చేసికొనిరి" ఆది. 6:1,2. "నరుల కుమార్తెలు," బహుశా దేవుని నిబంధనలయందు విశ్వాసము ద్వారా జీవించని ప్రజలను సూచించి యుండవచ్చును. "దేవుని కుమారులు," దేవునియందలి విశ్వాసము ద్వారా జీవించిన తలిదండ్రుల పిల్లలైయుండవచ్చును. పరిస్థితి ఏమయినప్పటికి, ఎనిమిది మంది తప్ప లోక జనాభా మొత్తమును తుడిచిపెట్టుటకు దేవుని నిర్ణయములో వివాహము ఒక పాత్రను పోషించినది.

మోషేకు దేవుడు సర్వశక్తిగల దేవుడుగా తన్నుతాను బయలుపరచుకొన్నాడు (దీనికి హెబ్రీ మాట ఏల్‌షద్దాయ్). మరియు ఆయన తన పేరు "యెహోవా" అని తెలిపినాడు. దాని అర్థము "స్వయంభవుడు" లేక "నిత్యుడు" (నిర్గమ. 6:3) మన సృష్టికర్తయైన దేవుడు సర్వశక్తిమంతుడు మరియు ఆయన మానవుల కొరకు నిత్య ప్రణాళిక కలిగియున్నాడు. సాతాను, హవ్వను మోసపుచ్చక ముందే వాడిని తీసివేయు శక్తి ఆయనకున్నది. ఆయన అలా చేసినట్లయితే బైబిలులో మనకు దేవుని కథ ఉండెడిది కాదు. పిల్లలు ఎన్నుకొను అవకాశము కలిగియుండుట వలన ఆయన నిత్య రాజ్యములో పిల్లలు ఉండి ఉండేవారు కాదు. దేవుడు సాతానును తీసివేయ గలడు, కానీ అప్పుడే కాదు. "అనేక కుమారులను మహిమకు తెచ్చుటకు" యేసు వచ్చినప్పుడు ఆయన ఆ పని చేస్తాడు (హెబ్రీ. 2:10; ప్రకటన 20:10) చూడుము. తన ఆజ్ఞలకు విధేయత చూపునట్లు దేవుడు ప్రజలను బలవంతపెట్టి ఉండవచ్చును. "నీవు జీవములో ప్రవేశింపగోరిన యెడల ఆజ్ఞలను గైకొనుము" మత్తయి 19:17 అని యేసు చెప్పెను. దేవుడు సాతానును ఎందుకు తీసివేయలేదు లేక విధేయత చూపుటకు ప్రజలను ఎందుకు బలవంతపెట్టలేదు? ప్రజలందరూ ఆయన పిల్లలుగా ఉండాలని దేవుని ఉద్దేశము. మనము దేవునివాక్యము చదువుచుండగా ఎప్పుడూ ఈ విషయ మును మన మనస్సునందుంచుకొనవలెను. దేవుని పిల్లలు మరియు భూలోక తలిదండ్రుల పిల్లలు "లోపటి నుండి బైటకు" అభివృద్ధి చెందుతారు. దేవుడు, పిల్లలు ఎలా అభివృద్ధి చెందాలని సృజించినాడో అలా దేవుడు, తలిదండ్రులు తమ పిల్లలను అభివృద్ధి పరచవలెను. పిల్లలకు ఎన్నుకొను అవకాశం కావాలి; లేనిచో వారు పిల్లలుగా వ్యక్తీకరింపబడరు.

ఆది కాండము నుండి ప్రకటన వరకు ఉన్న కథలో ముఖ్య కథనము, యేసు తన తండ్రి నిత్యరాజ్యములోనికి "దేవుని కుమారులను" విడుదల చేయుటయై యున్నది (లూకా 6:35, 36). సాతాను అతని గుంపును దేవుడు యేసుకు పాద పీఠముగా చేయు వరకు వారు విరోధులు (ప్రతి నాయకులు)గా ఉంటారు (1 పేతురు 5:8; హెబ్రీ. 1:13). ప్రజల సహజ వాంఛల తృప్తి కొరకు అపవాది దుష్ట అవకాశములను ఇస్తాడు. దేవుడు నిబంధనలను ఇస్తాడు. ఆయన నిబంధనలు

పాటించుటకు కృప మరియు ధర్మవిధులు కలిగి ఉంటాయి. దేవుని ప్రజలు విశ్వాసము కలిగి ఉంటారు. ఆయన నిబంధనలు వారి సహజ అవసరతలకు తృప్తినిస్తాయి. మన సహజ అవసరతలైన మహిమ, ఘనత, సమాధానము యొక్క తృప్తి కొరకు ఈ విధముగా దేవుడు నిరీక్షణను ఇస్తాడు (రోమా 2:10). దేవుని నిబంధనలను అంగీకరించుటకు లేక తిరస్కరించుటకు మానవులు అవకాశము కలిగి ఉన్నారు. నిజంగా, మనము పిల్లలను పెంచుచున్నాము. కాబట్టి వారు ఎన్నుకొను అవకాశములు కలిగి ఉంటారని ప్రతి తల్లికి తండ్రికి తెలుసు. దేశ చట్టము ద్వారానో లేక లేవీయ యాజకత్వపు చట్టము ద్వారానో పిల్లలు సరిగా పెంచబడలేరు.

ఆదాము నుండి అబ్రాహాము వరకు ఉన్న దేవుని కథను గూర్చి అతికొద్ది వివర ములు మనకు ఇవ్వబడినప్పటికి, ఆదికాండములో మనకు అనేక అంశములు పరిచ యము చేయబడినవి. మిగతా దేవుని కథను మనము చదువుట ద్వారా ఆదాము నుండి మోషే వరకు దేవుని ద్వారా ఈ బోధలు ఎలా ఉపయోగింపబడినవో మనము ఎరుగగలము. వీటిలో కొన్ని బోధలు క్రింది విధముగా ఉన్నవి.

**నిబంధనలు:** దేవుడు మనకు నిబంధనలను ఇచ్చుట ద్వారా మానవులను ఎప్పుడూ గౌరవిస్తూ ఉన్నాడు. కొత్త నిబంధన అనగానేమి? మన కొరకు దేవుడిచ్చిన ప్రస్తుత నిబంధనను మనమంగీకరించక పోయినట్లయితే, దేవునితో సహవాసము కలిగి యుండడం అసాధ్యము (హెబ్రీ 8:10-12). తిరిగి జన్మించు క్రమములో దేవుని నూతన నిబంధనను అంగీకరించుట ప్రధాన విషయము.  పాపక్షమాపణ కొరకు బాప్తిస్మము పొందుటకు ముందు నిబంధన మీరుట నుండి నిబంధనను పాటించువారుగా తిరుగుటకు క్రైస్తవులు నిర్ణయించుకొనవచ్చును.

**చట్టములు:** చట్టములు రెండు రకములు. చట్టమును అతిక్రమించిన వారిని శిక్షించుటకు, కోర్టుల ద్వారా ఉపయోగించు దేశ చట్టమును లోకములో అనేకులు అర్థము చేసికొంటారు. అలాగే మొక్కల పెరుగుదలను గూర్చి మరియు ఈ విశ్వము, చెట్లు పని చేయుటను గూర్చి వివరించు ప్రకృతి చట్టమును ప్రజలు అర్థము చేసికొంటారు. మనుషులు అంగీకరించనిది ఏమిటంటే, యేసు క్రీస్తు బోధించి, మన "ఆత్మలను" గూర్చి మానవులను వెలిగించుటకు జీవించి చూపిన జీవనియమ ములను అంగీకరించరు. జీవనియమములు ప్రకృతి నియమముల వర్గమునకు చెంది ఉంటాయి. లేవీయ యాజకత్వపు తాత్కాలిక అవసరత, దాని ఉద్దేశము మరియు మోషే ధర్మశాస్త్ర ఉద్దేశము మనము అర్థము చేసి కొనుటకు తరువాత పాఠము సహాయపడుతుంది.

**దేవుని ప్రజలు:** దేవునితో తమ్మును గుర్తించుకొను ప్రయత్నములలో ప్రజలు తమ్మును తాము వివిధ పేర్లతో గుర్తించుకొన్నారు. విస్తృతార్థములో, మనలను మనము గుర్తించు కొనుటకు రెండే రెండు మార్గములున్నవి. అయితే దేవుని ప్రజలము లేకపోతే కాదు. మనము నిబంధనను పాటించు వారము లేక నిబంధనను అతిక్రమించువారము. మనము దేవునివలె జీవముగల వారమవుతాము లేక మనము పాపములో మరణిస్తాము.

**వాగ్దానములు:** వాగ్దానములను దేవుని నిబంధనలలో కనుగొంటాము. అవి మన విశ్వాసమునకు ప్రధానవిషయములు. విశ్వాసము ప్రధానాంశమును కలిగి ఉండవలెను. మన విశ్వాసము యొక్క ప్రధానాంశము, ప్రస్తుతము మన "జీవిత పెట్టె"లో "నిరీక్షింపబడు వాటియొక్క నిజస్వరూపమును అదృశ్యమైనవి యున్న వనుటకు రుజువు" అవుతుంది (హెబ్రీ. 11:1). నేడు కూడ దేవుని ప్రజలకు సంబం ధించిన వాగ్దానములు ఆది. 12:1-3లో అబ్రాహామునకు చేయబడినవి. ఆది. 12:1, 2. నుండి ప్రస్తుతము వరకు దేవుని ప్రజలు అబ్రాహాము పిల్లలుగా గుర్తింప బడినారు. గలతీ. 3:26-29 చూడుము. అబ్రాహాముతో దేవుడు చేసిన వాగ్దానములు మన తరువాత పాఠములో ముఖ్యఆలోచనలైయున్నవి.

**అర్పణ:** దేవుని ప్రజలు దేవుని ఆరాధించుటకు ఇది ఒక పద్ధతి. ఆయన ప్రథమ ఫలములలో శ్రేష్టమైన వాటిని కోరుకొంటాడు. లేవీయ యాజకత్వపు మన అధ్య యనములో మనకు వివిధ రకముల అర్పణలను గూర్చి పరిచయము చేయబడి నది. ఒకటి పాపపరిహారార్థబలి. ఆదాము నుండి మోషే వరకు పాపపరిహారార్థబలి అర్పించిన సంఘటనలు కనిపించవు. మెల్కీసెదెకు యాజకత్వమునకు పాపమును ఆపాదించు చట్టము జతపరచబడలేదు (రోమా 5:12-14).

**యాజకత్వములు:** దేవుని చేత ఇవ్వబడిన రెండే రెండు యాజకత్వ క్రమములు కలవు. ఒకటి ఈ పాఠము యొక్క అంశము. యేసు యాజకత్వము మెల్కీసెదెకు యాజకత్వ క్రమములోనిది (హెబ్రీ. 5:10) మరొకటి, లేవీయ యాజకత్వముగా గుర్తింపబడిన తాత్కాలిక "క్రమము" (హెబ్రీ. 7:11).

ఈ పాఠములో ఏర్పాటు చేసిన విశ్వాస వరుస క్రమము, జీవనియమమును,  విశ్వాసము ద్వారా నీతిమంతులుగా తీర్చబడు బోధను అర్థము చేసికొని, అంగీకరించు టకు చేయబడినది. దేవుని నిబంధనలయందు పరీక్షింపబడిన విశ్వాసముగల ప్రజలు పరిశుద్ధపరచబడిన పాపులు. ఈ కృపను ఆధారముచేసికొని, మనము దేవునితో సమా ధానము కలిగియున్నాము మరియు నిజస్వరూపమైన విశ్వాసము కలిగియున్నాము.